## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 22 | volume: 1, Issue:22 | మంగళవారం 19 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ప్రజలకు ప్రయోజనకరంగా ప్రవర్తించండి




– ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హెచ్చరిక...

న్యూఢిల్లీ : లోక్‌సభ సోమవారం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025. అయితే, ఈ సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు లోక్ సభలో తీవ్ర గందరగోళం సృష్టించారు. ఒక దశలో నిరసనలు, నినాదాలు మిన్నంటడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా విపక్ష సభ్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకురావడంపై లోక్ సభ స్పీకర్ మండిపడ్డారు.

మిగితా 7లో...

## మంజీరా నది ఉగ్రరూపం



- ఆరో రోజు కూడా నీటిలోనే ఏడుపాయల వనదుర్గ ఆలయం...
- సింగూరు ప్రాజెక్టు నీటి విడుదలతో ఉప్పొంగిన మంజీరా నది...
- అమ్మవారి పాదాలను తాకుతూ ప్రవహిస్తున్న వరద...

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ ఆలయం ఆరో రోజు కూడా జలదిగ్బంధంలోనే కొనసాగుతోంది. సింగూరు ప్రాజెక్టు నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో ఏడుపాయల ఆలయ ప్రాంగణం మొత్తం వరద నీటితో నిండిపోయింది. ఆలయం వద్ద ఉన్న వనదుర్గ ఆనకట్టపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వరద ప్రవాహం నేరుగా ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించి, అమ్మవారి పాదాలను తాకుతూ రాజగోపురం ముందు నుంచి పారుతోంది. దీంతో ఆలయంలోకి భక్తులను అనుమతించడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. గత ఆరు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల దర్శనం కోసం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం వద్ద ఏర్పాటు చేసి, అక్కడే పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాజగోపురం నుంచే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న గర్భగుడి వైపు, వనదుర్గ ఆనకట్ట వైపు భక్తులు వెళ్లకుండా పహారా కాస్తున్నారు. మంజీరా నదికి వరద తగ్గే వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఓటరు జాబితా సవరణ
### ఓట్ల చోరీకి నూతన ఆయుధం

ఓట్ల చోరీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటరు జాబితాను సవరించి, పౌరుల ఓటు హక్కును దోచుకుంటున్నారని ఆరోపిస్తూ 'ఓట్ అధికార్ యాత్ర' పేరుతో యాత్ర చేపడుతున్నారు. ఈ యాత్ర రెండో రోజు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా అభివర్ణించారు. 'ఒక వ్యక్తి, ఒక ఓటు' సూత్రాన్ని పరిరక్షిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్ల చోరీకి కొత్త ఆయుధం. దీనికి ఆధారమే ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తులు. వారంతా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేశారు. కానీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సమయానికి వారి గుర్తింపు, ఉనికి భారత ప్రజాస్వామ్యం నుంచి తుడిచిపెట్టుకుపోయింది' అని రాహుల్ గాంధీ తన పోస్టులో రాసుకొచ్చారు. బీహార్‌లో చర్యల తర్వాత తమ పేర్లను ఓటర్ల లిస్టు నుంచి తొలగించినట్లు వారు తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ తన వాట్సాప్ ఛానెల్‌లోని పోస్ట్‌లో తెలిపారు. వారి పేర్లను కూడా అందులో ప్రస్తావించారు.

# యుద్ధం ముగించాల్సిందే



- అమెరికా చేరుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ...
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, యూరప్ అగ్రనేతలతో కీలక సమావేశం...
- రష్యాపై ఒత్తిడి పెంచి, శాశ్వత శాంతి సాధించడమే లక్ష్యమని వెల్లడి...
- గతంలోలా భూభాగాలను వదులుకోబోమని జెలెన్‌స్కీ స్పష్టీకరణ...
- ట్రంప్ వైఖరిపై, శాంతి ఒప్పందంపై యూరోపియన్ దేశాల ఆందోళన...

ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే దిశగా జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు కీలక దశకు చేరుకున్నాయి. రష్యాపై ఉమ్మడిగా ఒత్తిడి పెంచి, శాశ్వత శాంతిని సాధించే లక్ష్యంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం వాషింగ్టన్‌లో అడుగుపెట్టారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలు యూరోపియన్ అగ్రనేతలతో ఆయన జరపనున్న ఉన్నత స్థాయి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

మిగితా 7లో...

### పీఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తలాప్'
## వర్క్‌షాప్ నిర్వహణ



–ప్రెస్ సేవా పోర్టల్ పై అవగాహన పెంపొందించుకోవాలి...
–పి ఆర్ జి ఐ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ బవేజా...


**హైదరాబాద్, ఆగస్టు 18( మనవార్త )**హైదరాబాద్ :సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) యోగేష్ బవేజా మాట్లాడుతూ ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. శృతి పాటిల్, పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. అశుతోష్ మొహ్లే, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. గౌరవ్ శర్మ, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు గాయత్రి, శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..




హైదరాబాద్ మహానగరంలోని భారీ వర్షం కురుస్తోంది. ఈ వర్షం కారణంగా.. అనేక ప్రాంతాల్లో రహదారులపైకి భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి.రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు మెల్లగా సాగుతున్నాయి. అయితే భారీ వర్షం కారణంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సాయంత్రం నుంచి కురుస్తున్న భారీ వర్షంతో ఫిలింనగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాలు జలమయమైనాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి.. సహాయక చర్యలు చేపట్టాయి.మరోవైపు.. భారీ వర్షాలు కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నగరంలోని ప్రధాన రహదారుల్లోని వీధి దీపాలు సైతం వెలగడం లేదు. ఇక భారీ వర్షానికి ఈదురు గాలులు సైతం తోడయ్యాయి. దీంతో ఆదివారం కావడంతో.. పిల్లలతో కలిసి బయటకు ప్రజలు తీవ్ర ఇబ్బందులుహొపడుతున్నారు

## పలు పాఠశాలలకు
### బాంబు బెదిరింపులు




దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపాయి. సోమవారం ఉదయం నగరంలోని పలు విద్యాసంస్థలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ద్వారకా ప్రాంతంలోని రెండు పాఠశాలలు, ఓ కళాశాలకు ఇవాళ ఉదయం బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈమెయిల్ ద్వారా ఆయా విద్యాసంస్థలకు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. సోమవారం ఉదయం 7:24 గంటల సమయంలో బాంబు బెదిరింపులకు సంబంధించిన సమాచారం తమకు అందినట్లు ఢిల్లీ ఫైర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. సమాచారం రాగానే ఢిల్లీ పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఆయా విద్యాసంస్థల వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలలు, కళాశాల ప్రాంగణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాగా, గత నెల ఢిల్లీ, బెంగళూరు నగరాల్లోని పలు పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. జులై 18న బెంగళూరులోని 40 స్కూల్స్, ఢిల్లీలోని 45 ప్రైవేట్ పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. రంగంలోకి దిగిన పోలీసులు అవన్నీ బూటకపు బెదిరింపులుగా తేల్చారు. ఇలా వరుస బెదిరింపులతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

## తనయుడి జ్ఞాపకార్థం దుప్పట్లు పంచిన ముత్యం కృష్ణ ప్రసాద్



**వేములవాడ ఆగష్టు 18(మనవార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణం లోని స్థానిక వాసవి నిత్యఅన్నదాన సత్రం నందు సత్రం అకౌంటెంట్ ముత్యం ప్రసాద్ ధర్మపత్ని మొత్తం వినోద వారి కుమారుని ముత్యం సాత్విక్ గారి 8 వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి తండ్రి ముత్యం కృష్ణ ప్రసాద్ సుమారు 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణి చేసారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సాత్విక్ జ్ఞాపకార్థం పలు సేవకార్యక్రమాలు చేసుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో తండ్రి ముత్యం కృష్ణ ప్రసాద్ తల్లి వినోద పాలుగోన్నారు.

## యూరియా కొరత రైతులు కలత



**-అన్నదాతలకు యూరియా కరువు....**
**-యూరియా కొరతతో రైతు కుదేలు.......**
**-తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల్లో తనిఖీలు శూన్యం.....**

**బూర్గంపాడు, మనవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర యూరియా కొరకు రైతులు బారులు తీరారు. యూరియా నిలవలు తక్కువగా ఉన్నందున అధికారులు చేసేదేమీ లేక ఒక్కో రైతుకు ఒక యూరియా సంచి,ఒక నానో యూరియా బాటిల్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం. పది ఎకరాలు సాగు చేస్తున్న రైతుకు ఒక యూరియా సంచి ఎటు సరిపోతుందని లబోదిబోమంటూ అధికారులతో వాగ్వాదానికి దిగుతున్న రైతన్నలు. ఇక బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల్లోని యూరియా నిల్వలను యూరియాకు మంచి డిమాండ్ ఉండటంతో దారి మళ్లించి జేబులు నింపుకుంటున్న ఆగ్రోస్ యాజమాన్యాలు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న సంబంధిత అధికారులు. ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల ఆవశ్యకత, ప్రాముఖ్యత రైతులకు తెలవకపోవడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తున్న ఆగ్రోస్ నిర్వాహకులు. ఇక యూరియాను రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందా అంటే అవుననే సమాధానాలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాడిన ఈ దశబ్ద కాలంలో రైతులు ఎన్నడూ చూడని యూరియా కరువును చూడటం ఇదే తొలిసారని రైతులు వాపోతున్నారు. యూరియా కొరతతో రైతు నాటిన పంట పొలాలకు నత్రజని లోపించడంతో రైతుకు దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందటున్నారు. రైతులకు అందించే యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవడంతో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు దీనంగా యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. యూరియా కొరతకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ ఊహించినంత ఫలితం లేకపోవడంతో రైతులు దివాలా తీస్తున్నారు. ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో యూరియా నిలవలు లేకపోవడంతో రైతులు కలత చెందుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి చొరవ తీసుకొని రైతన్నకి కావాల్సిన యూరియాను సరఫరా చేయాల్సిందిగా ఈ సందర్భంగా అన్నదాతలు కోరుతున్నారు.

## యూరియా లేక రైతుల ఆందోళన...



**-సుజాతనగర్ సొసైటీ కార్యాలయం ఎదుట నిరసన సిపిఎం నేత పుల్లయ్య ఆగ్రహం.....**
**-సకాలంలో ఎరువులు ఇవ్వకపోతే పంట నష్టమే....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల సొసైటీ కార్యాలయంలో యూరియా ఎరువు కొరత రైతుల ఆవేదనకు దారి తీసింది. సొసైటీ ఆఫీసు ఎదుట గుమికూడిన రైతులు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.ఆందోళనలో పాల్గొన్న సిపిఎం నాయకుడు పుల్లయ్య మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. రైతులు విత్తనాలు వేసి ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ యూరియా సరఫరా లేకపోవడం పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సకాలంలో ఎరువులు ఇవ్వకపోతే రైతులు భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల వాక్యాలురైతులు మాట్లాడుతూ, "రోజూ సొసైటీ కార్యాలయం తలుపు తడుతున్నాం. కానీ అధికారులు సరైన సమాధానం ఇవ్వడం లేదు. పంటల పెరుగుదలకు ఇప్పుడు యూరియా అవసరం. ఇది లేకపోతే మా కష్టం వృథా అవుతుంది" అని వాపోయారు.ప్రభుత్వానికి హెచ్చరిక సిపిఎం నాయకులు, రైతులు కలిసి వెంటనే ఎరువులు అందజేయాలని, లేదంటే సొసైటీ ఆఫీసుల వద్ద నిరసనలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మార్నింగ్ వాక్ లో ప్రభుత్వ విప్....



**-సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే...**
**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజు ఉదయం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మార్నింగ్ వాక్ లో స్థానిక ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా పలు వార్డులలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతూ తీసుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం కొన్ని సంవత్సరాల క్రితం నాటి పురాతన చేదబావిని తప్పుడు సర్వే నెంబర్ తో ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని ఆ స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్యకు వినతి పత్రాన్ని స్థానిక ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లో ఇసుక మాఫియా బీభత్సం



**-విచారణ జరపాలని ప్రజల డిమాండ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో ఇసుక మాఫియా మళ్లీ పెరగడం స్థానికుల్లో ఆందోళనకు దారితీసింది. జెసిబిలతో మట్టిని ఎత్తిపడేస్తూ, ట్రాక్టర్లలో నిరభ్యంతరంగా తరలింపులు జరుగుతున్న ఘటనలపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్న చిన్న మోటార్ సైకిళ్లకు నంబర్ ప్లేట్లు లేవని కేసులు నమోదు చేసే పోలీసులు, డజన్ల కొద్దీ ట్రాక్టర్లు నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "సాధారణ ప్రజలపై వెంటనే స్పందించే పోలీసులు, ఇసుక మాఫియా వంటి పెద్ద అక్రమాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒక రిపోర్టర్ మట్టి తోలకంపై స్థానికులను ప్రశ్నించగా, "గత 40 సంవత్సరాలుగా ఇసుక మాఫియా కొనసాగుతూనే ఉంది. కానీ ఇటీవలి కాలంలో ఇంత భయంకరంగా మాఫియా ఎప్పుడూ జరగలేదు" అని వారు స్పష్టంచేశారు.ప్రజల వాదన ప్రకారం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ అక్రమాలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కలెక్టర్‌ను కలిసి అధికారిక ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.స్థానికుల డిమాండ్ ఇసుక మాఫియాపై కఠిన విచారణ జరపాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## కలెక్టరేట్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు...



**-పాల్గొన్న కలెక్టర్ జిల్లా అధికారులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమ వారం రోజు కలెకరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని , తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగు బాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజా స్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి ఆదర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సి ఈ ఓ శోభా రాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అధికారి నాగిరెడ్డి , బి సి వెల్ఫేర్ అధికారి సాహితీ , సంఘ నాయకులు , జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## నానో రకాల ఉత్పత్తులు రైతులకు ఎంతో మేలు



**బూర్గంపాడు/ మనవార్త:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన సోము ఆదిరెడ్డి అనే యువరైతు నానో పెస్టిసైడ్స్ వాడటం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అంటున్నారు. ఇటీవల యూరియా కరువు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న వేళ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా బాటిల్ ను వాడటంతో చక్కని ఫలితాలు వస్తున్నాయని నేటితరం యువతకు మంచి సందేశాన్ని అందిస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఫర్టిలైజర్స్ అగమ్య గోచరంగా మారిన వేళ అందని దానికోసం ఎదురు చూసి కాలాన్ని వృధా చేసే దానికంటే కొత్త పరిజ్ఞానంతో మార్కెట్లో చలామణిలో ఉన్న నానో రకాలైన నానో యూరియా నానో డిఏపి మొదలగు పెస్టిసైడ్స్ వాడుట వలన రైతుకు సులభతరం ఎంతో లాభదాయకంగా ఉంటుందని అంటున్నారు. ఒక నానో డిఏపి 1లీటర్ ధర 600/- ఉండగా, అదే డీఏపీ ఫర్టిలైజర్ 50 కేజీల సంచి ధర సుమారు 1500- రూపాయలుగా ఉంటుంది. ధరలో నానో తో పోలిస్తే రెండు రెట్లు అధికం కాబట్టి రైతు సోదరులారా మేల్కొని నానో వినియోగాన్ని అవలంబించుకోవాలని వృధా ఖర్చులను తగ్గించుకొని అధిక లాభలు సాధించాలని అంటున్నారు. ఒక నానో యూరియా బాటిల్ ధర 220/- గా, అదే 45 కేజీల యూరియా సంచి 270/- ఉంటుంది. పాత పద్ధతులైన ఫర్టిలైజర్స్ మందులు వెదజల్లడం ద్వారా వాతావరణ మార్పుల కారణంగా మొక్కకు సరైన పోషకాలు అందక,మొక్క గ్రహించలేక, ఫర్టిలైజర్స్ వృధా అయ్యి రైతు నష్టపోయే అవకాశాలు ఉన్నందున పలుమార్లు ఫర్టిలైజర్స్ అధిక సంఖ్యలో వాడాల్సి ఉంటుందని అంటున్నారు.నేటితరం రైతులకు సలహాలతో కూడిన మెలుకువలు తెలుపుతున్నారు. నానో పెస్టిసైడ్ పిచికారితో మొక్కకు కిరణజన్య సంయోగాక్రియ అధిక సంఖ్యలో జరిగి మొక్క బలంగా, దృఢంగా ఏర్పడి మొక్కకు కావలసిన పోషకాలు మెండుగా లభిస్తాయని రైతులు వృధా ఖర్చులను తగ్గించుకొని ఆదాయ మార్గాలను అవలంబించుకోవాలని ఈ సందర్భంగా రైతులకు వివరిస్తున్నారు. తాను నానో ఫెస్టిసైడ్స్ వాడుతున్నట్టు తెలుపుతూ వాటి పనితీరు రైతుకు చాలా ఆదాయాన్ని చేకూర్చేలా ఉంటుందని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నర్మల మానేరు ప్రాజెక్టులోకి నీటిమట్టం పెరుగుతుంది..



**-వర్క్ ఇన్స్పెక్టర్ శాత్ర బోయిని రమేష్...**

**గంభీరావుపేట. ఆగస్ట 18 మన వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల లోని ఎగువ మానేరు ప్రాజెక్ట లోకి ఎగువ విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగు , సిద్దిపేట జిల్లా కూడవెల్లి వాగుల వరద నీరు భారీగా రావడంతో ఎగువ మానేరు లోకి క్రమం క్రమంగా నీటిమట్టం పెరుగుతుంది. నీటి నిల్వ సామర్థ్యం 31 అడుగులకు గానూ 31 అడుగులు కాగా రెండు ఫీట్ల నీరు తక్కువ ఉండడంతో మత్తడి పై నుంచి తోలుకులు. పడడంతో రేపు అర్ధరాత్రి ఉదయం వరకు మత్తడిదొంకే అవకాశం ఉందని ఎగువ మానేర్ పరివాహ ప్రాంత ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని . వాగుల వద్ద రైతులు ఎవరు కూడా పశువులను కట్టి వేయవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని గంభరావుపేట వాగు పరివాహ ప్రాంత రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అధికారులు తెలిపారు.

## సర్వాయి పాపన్న గౌడ్ 375 వేడుకలు..



**గంభీరావుపేట. ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి..**
గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చే రాల వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారుమండలం 375వ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మండల గౌడ సంఘ అధ్యక్షులు చేరాల వెంకట స్వామి గౌడ్ కార్యవర్గ సభ్యులు కులస్తులు చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మండల గౌడ సంఘ అధ్యక్షులు చేరాల వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ బహుజనుల కోసం చేసిన పోరాటాన్ని కొనియాడారు ప్రతి గౌడ బిడ్డతో పాటు బహుజనులంతా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను అనుగుణంగా కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాప గారి వెంకటస్వామి గౌడ్ పాపగారి శ్రీనివాస్ గౌడ్ బంగ్లా రాజు గౌడ్ బంగ్లా సుదర్శన్ గౌడ్ నరేష్ గౌడ్ బిక్షపతి గౌడ్ లక్ష్యం పురం రాజు గౌడ్ అరవింద్ గౌడ్...గుర్రం నాగరాజు గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ ఖుషి గుంపుల కిషన్ సురేష్ గౌడ్ గుండ్ల పెల్లి నాగరాజ్ శివ గౌడ్ రంజిత్ గౌడ్ శివ గౌడ్ ఉదయ్ గౌడ్.

## ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు ఈనెల 30కి పొడగింపు....



**-స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ గంజి రమేష్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరి స్టడీ సెంటర్ 144 శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీ అడ్మిషన్లు పొందుటకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను పొందుటకు ఎంతో ఉపయోగ కరంగా వుంటుందని , ప్రైవేట్ , ప్రభుత్వ రంగాలలో ఉద్యోగం చేస్తూ , చదువును మధ్యలో ఆపేసిన వారు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగావకాశాల కొరకు ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్ ఇతర యూనివర్సిటీ ల డిగ్రీ సర్టిఫికెట్ తో సమానమని ఆయన అన్నారు. అలాగే డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి కూడా ఈ నెల 30 వరకు అవకాశం ఉందని , మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్య , సెల్ నంబర్ 9000 590545 ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా మార్కండేయ దేవాలయ 28వ వార్షికోత్సవం




**గజ్వేల్ ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో పద్మ శాలి సంఘము, శ్రీ శివ మార్కండేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ 28వ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు, సుప్రభాత సేవ, విగ్నేశ్వర పూజ స్వస్తి వాచనము, స్వామివారికి రుద్రాభిషేకం, పాలాభిషేకం, బిల్వపత్రి పూజ, అమ్మవారికి ఒడి బియ్యం, సమర్పించి భక్తులకు మహా నివేదత తీర్థ ప్రసాదాలు, మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డమిది ఆంజనేయులు,గౌరవ అధ్యక్షులు దొంతుల ప్రభాకర్ మాట్లాడుతూ మనము ఎన్ని దేవతల పూజలు చేసిన, కుల దేవత పూజలు చేయనిది ఏ వ్రతం సఫలం కాదు, కుల దేవతలే కష్టాలు లేకుండా చేస్తారని కకోరిన కోర్కెలు నెరవేర్చుతారని, పూరాణాలో వ్యాసుని మాట కావున పద్మశాలీల కుల దేవత, మన మార్కండేయ స్వామిని కొలిస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం, కలుగునని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్, మాజీ అధ్యక్షుడు దుర్గ ప్రసాద్, యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,మార్కండేయ ఆలయ కమిటీ కోశాధికారి ఆడెపు బాలచంద్రం,సెక్రటరీ గాడి పల్లి విజయకుమార్, కమిటీ సభ్యులు. స్వర్గం చంద్రం, చెర్ల నర్సింలు, రాచకొండ శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్, సూరం లింగం, సలహాదారులు గాడిపల్లి శ్రీనివాస్, నల్ల శివకుమార్, బండి వెంకట నరసయ్య, చెప్యాల మల్లేశం, పోశెట్టి, పద్మశాలి సంఘం నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలు




**జహీరాబాద్, ఆగష్టు 18 (మన వార్త):** శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి వేడుకలను జహీరాబాద్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం అల్గోల్ కూడలి వద్ద పాపన్న గౌడ్ మహారాజ్ నిలువెత్తు చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ హుగ్గెల్లి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూస్వాములు, జాగీర్థారులు, దొరలు చేసే దురాగతాలను తిప్పి కొట్టడానికి గోల్కొండ కోటపై బడుగు బలహీనర్గాల జండా ఎగుర వేయాలని నిర్ణయించి, 1687 నుండి 1724 వరకు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పై తిరగబడ్డాడని కొనియాడారు. గోల్కొండ, భువనగిరి కోటలతో పాటు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్న తొలి బహుజన వీరుడు పాపన్న గౌడ్ మహారాజ్ అని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీనర్గాల విముక్తికి వీరోచిత పోరాటాలు చేశారన్నారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో బలహీనవర్గాల అభివృద్ధికి, రాజ్యాధికార దిశ గా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, మురళీ కృష్ణ గౌడ్, విఠల్ గౌడ్, వి ప్రభాకర్ గౌడ్, మాణిక్ ప్రభు గౌడ్, జయ ప్రకాష్ గౌడ్, నరసింహ గౌడ్, హన్మ గౌడ్, రంగయ్య గౌడ్, బాల గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గణేష్ గౌడ్, రాజు గౌడ్, పరశురాం గౌడ్, అనురాధ, రాజమణి, నందు గౌడ్, అశోక్ గౌడ్, దత్తు గౌడ్, టి ప్రభాకర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, మానయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ద్వారక వెంచర్ లో సోమవారం ఆర్యవైశ్య నాయకులు నర్సింలు అనిత దంపతులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ నూతన గృహప్రవేశం నిర్వహించిన దంపతులను కాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు వారితో పాటు ఆర్యవైశ్య నాయకులు ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న విజయ్ కుమార్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయండి



**-భూ కబ్జాలు, అవినీతి, బెదిరింపులు, అక్రమాల ఆధారాలతో పిసిసి చీఫ్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు...**
**గజ్వేల్ ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి** భూ కబ్జాలు, అక్రమాలు, అవినీతి, కులం పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న విజయ్ కుమార్ అలియాస్ కొమ్ము యాదగిరిని పార్టీ సభ్యత్వం నుండి తొలగించాలని కోరుతూ సోమవారం గజ్వేల్ కాంగ్రెస్ నేతలు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రతిరోజు బిఆర్ఎస్, బిజెపి నేతలతో అంటకాగుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కొమ్ము ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, ఎంపీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ప్రచారం చేసి నట్లు స్పష్టం చేశారు. అయితే తన ఎస్సీ సెల్ అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని గ్రామాల్లో భయభ్రాంతులకు గురిచేస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నట్లు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తెచ్చారు. డిసిసిబి ఎన్నికల్లో సైతం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి ఇదఅభ్యర్థులను విత్ డ్రా చేయించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా కొండపాక శివారులోని భూమిని ఓ మహిళను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోగా, జప్తి నాచారం శివారులో ప్రభుత్వ భూమి కబ్జా చేసి అనుచరులచే నిర్మాణాలు చేపట్టడం, తిమ్మారెడ్డిపల్లి లోని ప్రభుత్వ భూమి అక్రమనకు యత్నం తదితర చేపట్టినట్లు చెప్పారు. మండలంలో అమాయకులు, కాంగ్రెస్ నేతలను తన కులాన్ని అడ్డం పెట్టుకొని బెదిరింపులకు పాల్పడడం, తదితర చర్యలతో పార్టీ ప్రతిష్టకు మచ్చ తేస్తున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా పాల్గొనలేదని చెప్పారు. అంతేకాకుండా డిసిసి ఆధ్వర్యంలో సిద్దిపేట నుండి గవర్నర్ కార్యాలయం వద్దకు చేపట్టిన పాదయాత్రలో ఏ రోజు కూడా పాల్గొనలేదని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 15వ తేదీన డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సిద్దిపేటలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సందర్భంలో కొంతమందిని రెచ్చగొట్టి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం, ఆయన వాహన కాన్వాయిపై దాడి చేయించడం, దిష్టిబొమ్మలు తగలబెట్టించడం సంఘటనలకు పాల్పడినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, పరశురాం, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కృష్ణ, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, లింగారావు, సుఖేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య గౌడ్ తో పాటు తాజా మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డియాదగిరి నేతలు అజ్గర్ గుంటుకు శ్రీను కర్నకర్ రెడ్డి గాడిపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ డప్పు గణేష్ జూపల్లి లక్ష్మణ్ రాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం



**వేములవాడ ఆగస్టు 18 (మనవార్త ప్రతినిధి)**
40 మందికి పరీక్షలు, 6 మందికి ఆపరేషన్‌కు రిఫర్వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 30-40 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా, 6 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ చేయించుకునే వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేయనున్నట్టు రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోలిపాక నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీపీ, షుగర్, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు, ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్‌పై కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు జాగృతి కల్పించడానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సేవాభావంతో గ్రామాల్లో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి సహకరించే కార్యక్రమాల్లో యువత కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరానికి మంచి స్పందన లభించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రేకుర్తి కంటి దవాఖాన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నరసయ్య హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్ ట్రెజరర్ తోట శేఖర్ చార్టెడ్ అధ్యక్షుడు గోస్కుల రవి, రోమాల ప్రవీణ్, అడ్డిక జైపాల్ రెడ్డి, దాన తిరుపతి, పసుల అంజయ్య, గోపు రమేష్,హొసుంకరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో పాపన్న జయంతి వేడుకలు...



**-హాజరైన జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్...**
**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కల,పండ్ల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు. పాపన్న స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న భూస్వాములు దొరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు బలరాం, కుమారి, స్పందన, విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాచారం లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..



**బెజ్జంకి ఆగస్టు 18: (మన వార్త ప్రతినిధి)** బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.గ్రామ మాజీ సర్పంచ్ పెంటమీది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,"సర్వాయి పాపన్న మొఘల్ సామ్రాజ్యానికి సవాలు చేసి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసాడు.దుష్ట పరిపాలన,వెట్టి చాకిరి,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తొలి తెలంగాణ బహుజన వీరుడు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు,యువజన సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...



**రామాయంపేట ఆగష్టు 18(మన వార్త ప్రతినిధి నరేందర్)**
తెలంగాణ పోరాట యోధులు, బాహుబలి, బహుజన కులాల ఆశాజ్యోతి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను రామాయంపేట మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుడితే రాజుగా పుట్టాలి లేదంటే గౌడ కులంలో పుట్టాలని సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి గౌడ కులస్తులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు సర్వాయి పాపన్న చరిత్రను కనుమరిగే విధంగా కొన్ని ప్రభుత్వాలు చేశాయని ప్రస్తుతం ట్యాంక్ బండ్ పైన విగ్రహం ఏర్పాటు చేస్తూ అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు, తెలంగాణలోని అన్ని పట్టణాలలో, గ్రామాలలో, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పాపన్న గౌడ్ చరిత్రను మరింత ప్రచారంలోకి తీసుకరావడం జరిగిందన్నారు, ప్రస్తుతం గీత వృత్తి పైన, గౌడ జాతి పైన, ప్రభుత్వాలు వివక్ష చూపకుండా అన్ని రంగాలలో ప్రోత్సాహం అందిస్తూ సమాజంలో అత్యంత జనాభా ఉన్న గౌడ కులాన్ని మరింత ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కన్నాపురం కృష్ణ గౌడ్, మధునాల సిద్ధిరాములు గౌడ్, ఐరెని పృథ్వీరాజ్ గౌడ్, జంగంపల్లి శంకర్ గౌడ్, మధునాల స్వామి గౌడ్, కన్నాపురం యాదగిరి గౌడ్, సంతోష్ గౌడ్, నగేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధు గౌడ్, నాగరాజు గౌడ్, వినయ్ గౌడ్, రాజు గౌడ్, జీవన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్....**



**కుత్బుల్లాపూర్, ఆగష్టు18(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిం బేగం, నునవత్ శంకర్ , నునవత్ లక్ష్మణ్ నాయక్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద లక్ష యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు వారు పంపిణి చేశారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయంపేదలకు కొండంత అండగా మారిందాన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తి పోతల నీటి ప్రవాహం దగ్గరకు పోవద్దని హెచ్చరిక




**జహీరాబాద్, ఆగష్టు 18 (మన వార్త):** భారీ వర్షాల తో ఎత్తి పోతల వాటర్ ఫాల్స్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందని, ప్రజలు ఎవరు కూడా నీటి ప్రవాహం దగ్గరకు వెళ్ళ కూడదని జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం జాడీ మల్కాపూర్ గ్రామ శివారు, కర్నాటక సరిహద్దు లో ఉన్న ఎత్తి పోతల వాటర్ ఫాల్స్ లో వర్షా కాలం ఎక్కువ నీటి ప్రవాహం ఉన్నందున పర్యాటకులు సరదాగ వెలుతుంటారని ఎస్ఐ అన్నారు. కానీ వాటర్ ఫాల్స్ నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రమాదం సంభవించే అవకాశాలు ఉంటాయని, పర్యాటకులు నీటి ప్రవాహం దగ్గరకు వెళ్లకూడదని సూచించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి**
సర్దార్ సర్వాయు పావన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ అన్నారు,సోమవారం గజ్వేల్ చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్, గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఈయన చేసిన కృషి చరిత్రలో నిలిచింది. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ఒక ప్రతీక. నాటి కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను కావాలని ప్రజాస్వామ్యక స్ఫూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయం. విశ్వ కీర్తి పొందిన ఆయన గొప్పదనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జేజేల వెంకటేశం, గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్, పంజలా గణేష్ గౌడ్, రాజా మల్లా గౌడ్, జె.బలరాం గౌడ్, జె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్,జె.శ్రీనివాస్ గౌడ్, నక్క.రేగొండ గౌడ్, రాములు గౌడ్, నర్సింలు గౌడ్, తిరుపతి గౌడ్ , ఏ. సుధాకర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లేశం గౌడ్,కే.అర్జున్ గౌడ్, తాళ్ల నాగరాజు గౌడ్, రాములు గౌడ్,గుర్రం దేవేందర్ గౌడ్,ఎం శ్రీనివాస్ గౌడ్,బి.స్వామి గౌడ్, అప్కారి శ్రీధర్ గౌడ్, నర్సా గౌడ్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు...



**చిన్న శంకరం పేట ఆగష్టు 18(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం,గ్రామంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి వద్ద నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ దాదాపు 350 సంవత్సరాల క్రితమే కుల మత జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన బహుజన పోరాట యోధుడు, దీరుడు విప్లవ కారుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మహాత్మ జ్యోతిబా పూలే లు సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లకారుడు అని వారు కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను ప్రతి గౌడ కులస్తులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు భూమిగారి దుర్గా గౌడ్, శంబుని రాజ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ నాంపల్లి ,కిషన్ గౌడ్, సిద్దా గౌడ్ ,కృష్ణ గౌడ్, నరసింహులు గౌడ్, ముత్యాల గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**కొడిమ్యాల:ఆగస్ట్ 18 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండలానికి చెందిన గుర్రం నరసయ్య తల్లి, గుర్రం భూమక్క,మరియు రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన నా రెడ్డి పద్మాకర్ రెడ్డి తల్లి వరలక్ష్మి, గుడిసె నరసయ్య తల్లి దేవమ్మ గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా మృతుల కుటుంబీకులను సోమవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,మండల అధ్యక్షులు పులి వెంకటేష్ నాయకులు తదితరులుహాపాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య...



**-చిన్న శంకరంపేట ఆగష్టు 18...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు, కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు కూడా ఉండకూడదని ఆయన సూచించారు, ఎవరైనా తమ ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారని తెలిపారు, అదే విధంగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలో కూడా విద్యార్థులను పెచ్చులు ఊడుతున్న ప్రదేశంలో కూర్చోబెట్టకూడదని ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు సమాచారం అందివ్వాలని, జెడ్పి సీఈఓ ఎల్లయ్య సూచించారు, చాలా గ్రామాలలో చెరువులు, కుంటలు, అలుగులు పారుతున్నాయని ఎవరు కూడా ప్రజలు అలుగులు చూసేందుకు వెళ్లి ప్రమాద బారిన పడకూడదని ఆయన సూచించారు, అత్యవసర పరిస్థితుల్లోనే ప్రజలు బయటకు వెళ్లాలని ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా వర్షాకాలం కారణంగా త్రాగే నీరు కాచి చల్లార్చిన నీరు తాగాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీవో దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగరంలో మందుబాబుల వీరంగం.. బెల్ట్ షాపులపై చర్యలు ఎప్పుడన్న ప్రశ్న



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 18 (మనవార్త ప్రతినిధి):**
సుజాతనగరంలో మద్యం మత్తులో జరుగుతున్న అల్లర్లు, గొడవలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. గత పదిరోజులుగా ప్రతిరోజూ ఏదో ఒక ఘటన చోటుచేసుకుంటుండటం శాంతిభద్రతలపైనే ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున నలుగురు యువకులు ఘర్షణ పడటం,మరొకరు ఆటో అడ్డొచ్చిందని హడావుడి చేయడం,ఇంకొకరు మద్యం మత్తులో రోడ్డు మధ్యలో బట్టలు విప్పి పడుకోవడం ఇవన్నీ స్థానికులకు అసహనానికి కారణమయ్యాయి.ప్రజల వాదన ప్రకారం, ఈ పరిస్థితులకు బెల్ట్ షాపులే ప్రధాన కారణం. నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళ్లవరకు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. "రోడ్లపై గొడవలు, కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు అన్నీ ఈ బెల్ట్ షాపులే మిగిల్చిన విపత్తు" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక పోలీసుల నిర్లక్ష్యం పట్ల కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్న కేసులకే తక్షణ స్పందన చూపే పోలీసులు, మద్యం మత్తులో రోడ్లపై అల్లర్లు చేసే వారిపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చట్టపరంగా చూస్తే ఎక్సైజ్ చట్టం ప్రకారం బెల్ట్ షాపులు నిషేధితమైనవే. అయినప్పటికీ వాటిపై సరైన తనిఖీలు లేకపోవడం వల్లే ఈ సమస్య ఉధృతమైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజలు హెచ్చరిస్తూ "తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే, మేం నేరుగా జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ అధికారులను సంప్రదిస్తాం. అవసరమైతే సామూహిక ఆందోళనకూ వెళ్తాం" అని స్పష్టం చేశారు.

### కొత్తగూడెం ఏరియా రామవరం సివిల్ డిపార్ట్మెంట్ లో గుర్తింపు సంఘం ఎఐటియుసి

## కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జ్ జీ.వీరాస్వామి సమావేశం



**–సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై సమావేశం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మన వార్త ప్రతినిధి)**

గుర్తింపు సంఘం ఎఐటియుసి కొత్తగూడెం ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్న ఆయన మొట్టమొదట రామవరం సివిల్ డిపార్ట్మెంట్ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద సోమవారం ఉదయం సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం జి వీరాస్వామి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న జరిగిన దేశ వ్యాప్త సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేసిన మీకు ధన్యవాదాలు కానీ నో వర్క్ నో వేజెస్ పై పెనాల్టీ పడకుండా గుర్తింప సంఘం ఎఐటియుసి నాయకులు డైరెక్టర్ (ఫా)తో మాట్లాడి పెనాల్టీ పడకుండా రద్దు చేశాం అని వివరించారు దీనిని కాంట్రాక్ట్ కార్మికులు గమనించాలి అని అన్నారు, అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులు కు వెంటనే సీఎం పిఎఫ్ లెక్కలు చూసి బుక్ నీ అప్డేట్ చేసి వారికి ఇవ్వాలని కోరారు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు కూడా పర్మనెంట్ కార్మికులతో సమానంగా సింగరేణి సంస్థ లాభాలు రావడానికి వారు కూడా దీంట్లో భాగమే కాబట్టి వారికి యూనిఫాం సదుపాయం కల్పించాలి అని వాటిని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసి ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి రెండు జతలు యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా పలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై త్వరలోనే డిజిఎం(సివిల్) ని కలిసి మెమొరాండం ఇచ్చి సమస్యలు పై పోరాడి పరిష్కరిస్తాం అని తెలిపారు, ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ వీరాస్వామి, సివిల్ పిట్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్ సివిల్ డిపార్ట్మెంట్ బాధ్యులు పిట్టల రామచందర్, సివిల్ సూపర్వైజర్ షబ్బీర్,కాంట్రాక్ట్ కార్మికులు మరియు యూనియన్ బాధ్యులు పాల్గొనరూ.

## అంతగిరి శ్రీముత్యాల పోచమ్మ ఆలయానికి కొత్త పాలకవర్గం



**–చైర్మన్,సభ్యుల ప్రమాణ స్వీకారం..**

**ఇల్లంతకుంట ఆగస్టు 18 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం అంతగిరి గ్రామంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం కొత్త పాలకవర్గం ఏర్పాటు అయ్యింది.సోమవారం కోలపురి అంతగిరి చైర్మన్‌గా,గొట్టపర్తి ముత్యం,చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య,ఎల్కపల్లి మల్లయ్య,పల్లె తిరుపతిరెడ్డి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై,ఆలయ అభివృద్ధి,భక్తుల సౌకర్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఆయన మాట్లాడుతూ,సమస్యల పరిష్కారానికి కొత్త కమిటీ కలిసికట్టుగా కృషి చేయాలి అని సూచించారు.ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు,ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి,మండల కాంగ్రెస్ నాయకులు,స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేట పిహెచ్ సి లో క్షయ వ్యాధి అవగాహన



**గంభీరావుపేట. ఆగస్టు 18 మన వార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని పిహెచ్ సిలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ గంభీరావుపేట ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 161 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 30 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 26 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/-రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో లో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రమేష్,టి.బి సూపర్వైజర్ మహిపాల్, టిబి నోడల్ అమరావతి, ఎం ఎల్ హెచ్ పి శిల్ప, ఏఎన్ఎం లు విజయ, జ్యోతి, ప్రమీల మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కావేరి సీడ్ ప్లాంట్ ముందు రైతుల ఆందోళన



**–నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్...**

**శంకరపట్నం:ఆగస్టు18(మనవార్త ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ కావేరి సీడ్ ప్లాంట్ ముందు ఉమ్మడి వరంగల్,కరీంనగర్, నిజామాబాద్,మెదక్ నాలుగు జిల్లాలకు చెందిన సీడ్ ఆర్గనైజర్లు,రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు.సుమారు 4 వేల ఎకరాలలో ఆడ,మగ వరి విత్తనాలు ఇచ్చి సాగు చేయించినట్లు రైతులు తెలిపారు.దిగుబడి రాకపోతే నష్ట పరిహారం కింద 70 వేలు నష్ట పరిహారం చెల్లిస్తామని ఒప్పందపత్రం రాయించుకున్నారని గోడు వెళ్ళబోసుకున్నారు.తీరా ఒకటి రెండు క్వింటాల్లే దిగుబడి రావడంతో తూకం వేసుకొని ధాన్యం కంపెనీకి తరలించారని తెలిపారు.ఇప్పుడు నష్టపరిహారం ఇవ్వకుండా పండిన కాడికే డబ్బులు చెల్లిస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.దీంతో రైతులం తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రొడక్షన్ అస్టెంట్ జనరల్ మేనేజర్ సుమన్ రావు ఆర్గనైజర్లతో ఫోన్లో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళ విరమింపచేశారు.

## నేడు అక్బర్ పేట భూంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ రాస్తారోకో



**–దుబ్బాక ఆగస్టు 18 మనవార్త ప్రతినిధిలిభూషణంగౌడ్..**

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 19న ఆందోళన**

దుబ్బాక బస్తా యూరియా కోసం రైతులు పడుతున్న అష్టకష్టాలపై రైతులకు మద్దతుగా ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 19న మంగళవారం ఉదయం అక్బర్ పేట భూంపల్లి చౌరస్తాలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్, యూత్ విద్యార్థి సోషల్ మీడియా ప్రతినిధులు రైతు సోదరులు మీడియా మిత్రులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి రైతుల కష్టాలను ప్రభుత్వం కళ్లుతెరిచే విధంగా పోరాటం సాగిద్దాం దుబ్బాక ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## మల్యాలలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మల్యాల, ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి)**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకొని మల్యాల గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని కులస్తులు సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన పోరాట యోధుడు పాపన్న అని పలువురు కులస్తులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరబూజ చక్రంగౌడ్, బావు సంతోష్, యాగండ్ల చిరంజీవి, అనపురపు నాగరాజు, నరేష్, పులి రవి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పూజలు చేసిన గ్రామస్తులు



**చిన్న శంకరంపేట ఆగస్టు 18 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

గత రెండు రోజులకు కూరుస్తున్న భారీ వర్షాలకు చిన్న శంకరం మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి, సూరారం గ్రామంలోని రెడ్డి చెరువు అలుగు పారడంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి నాంపల్లి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు గ్రామస్తులు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు, రెడ్డి చెరువు పొంగిపొర్లుతుండంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడి చేరుకొని ఆనందం వ్యక్తం చేశారు, చెరువు కట్ట తెగిపోకుండా, నీళ్ల బాధ రాకుండా, గంగమ్మ తల్లి చల్లగా చూడాలని పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండే విధంగా అమ్మవారి కృప ఉండాలని గ్రామస్తులు కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి నాంపల్లి తో పాటు నాయకులు పవన్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, బిక్షపతి, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**శ్రీరంగాపురం ఆగస్టు 18 : (మన వార్త ప్రతినిధి)**

శ్రీరంగాపురం మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు నర్సన్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతిని అంబేద్కర్ చౌరస్తా నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 300 సంవత్సరాల క్రితమే సైన్యాన్ని తయారు చేసుకుని రజాకారులపై తిరగబడి పోరాటం చేసి గోల్కొండ పైన జెండా ఎగరవేసిన మహావీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన రమేష్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి కార్యక్రమాలను ముందు ముందు ప్రతి గ్రామంలో నిర్వహించి సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ వెంకటస్వామి,గౌడ సంఘం సభ్యులు నీరుగంటి వెంకటేష్ గౌడ్,మధుమోహన్ గౌడ్,మేఘనాథ్ గౌడ్,రాజ గౌడ్,వెంకటేశ్వర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల సందర్శన



**–ఆలయ ఈవో రాధాబాయి సమీక్ష....**

**వేములవాడ ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి )**

వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి రాధాబాయి స్వయంగా వివిధ ఏర్పాట్లను సమీక్షించారు. ఆలయ పరిధిలోని కోడెల క్యూలైన్లు, బ్రేక్ దర్శన్ క్యూ లైన్లు, ఉచిత దర్శనం క్యూలైన్లు, ధర్మగుండం, ఓపెన్ స్లాబ్ వంటి ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమీక్షలో వెంట ఆలయ సహాయక నిర్వాహణాధికారి శ్రీ బ్రహ్మన్న, శ్రీనివాస్ ఎస్పీఎఫ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**ఇల్లంతకుంట,ఆగస్టు 18 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన కరకవేణి లక్ష్మి ఆగస్టు 15న విద్యుత్ షాక్కు గురై మరణించారు. లక్ష్మి భర్త కరకవేణి రాజుకు చూపు లేదు. కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నారు: కొడుకు వరుణ్ (9వ తరగతి) మరియు కూతురు వైష్ణవి (4వ తరగతి),ఇద్దరూ చదువుతున్నారు. ఈ కుటుంబానికి దాచారం గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఉపాధ్యాయులు కుటుంబాన్ని పరామర్శించి,వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి ):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకుని దేశిని కోటి, ఆరెల్లి మల్లయ్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలవమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ లు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించాము సర్దార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ, బీసీ ,బహుజన కులాలను అణచివేతకు గురవుతున్న సమయంలో భూస్వాములు, పెత్తందారుల పై పాపన్న తిరుగుబాటు చేసి బహుజన కులస్తులందరినీ ఏకం చేసి హైదరాబాద్ గోల్కొండ ఖిల్లా పై మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి వారిని ఓడించి గోల్కొండ సామ్రాజ్యాన్ని కొన్ని సంవత్సరాలు పాలించిన దీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.ఆయన ఆశయ సాధనను స్ఫూర్తిని మనం తీసుకోవాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహంతో పాటు ఆ గుట్టను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు అని తెలిపారు.జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఇట్టి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పుర ప్రముఖులు సుంకరి రమేష్, పరశురాం,మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న, గూడెపు సారంగపాణి, హమాలి సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,శ్రీపతి నరేష్,పొనగంటి సారంగపాణి, దేశిని రాధా సదానందం, నాయకులు పూదరి రేణుక శివ, తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి, బొంగొని సదానందం,సట్ల చిరంజీవి,చిలుముల రామస్వామి,వోజ్జ శీను, రామచంద్రం సంపత్ ,యూత్ నాయకులు సునీల్ ఖలీల్ శివకృష్ణ,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్నందున గ్రామ ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు వెళ్ళగలరు



**దుబ్బాక ఆగష్టు 18 మనవార్త ప్రతినిధి భూషణంగౌడ్**
సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూర్ గ్రామం గత వారం రోజులుగా విస్తరంగా వర్షాలు కురుస్తున్నందున గ్రామ ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు వెళ్ళగలరని అలాగే విద్యుత్ స్థంబాల దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోగలరు కూలిపోయే దశలో ఉండే ఇండ్లలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవలెనని ఏవైనా ఇండ్లు కూలినట్లయితే గ్రామ పంచాయతికి వెంటనే తెలియపరచగలరని ఏదైనా విద్యుత్ సమస్యలు ఉంటె లైన్ మెన్ కు తెలియజేయగలరని గ్రామ పంచాయతీ కార్యదర్శి మషూమ్అలీ అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు డా"చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి నవీన్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాపై కలెక్టర్లు దృష్టి సారించాలి




**–రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు...**
**ములుగు ఆగస్ట 18 మనవార్త**
వానకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు అందేలా కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సోమవారం రోజున మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ సచివాలయం నుండి అన్ని జిల్లా ల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ మహేందర్. జీ.పాల్గొన్నారు. జులై, ఆగస్టు నెలలో వర్షాలు కురవడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, పప్పు దినుసులు వంటి పంటలు ఒకేసారి పండించడం వల్ల యూరియా సమస్య ఉన్నదని,ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్, రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి రైతుల సంక్షేమం 13 వేల కోట్ల రూపాయలు కొరకు ఖర్చు చేసిందని అన్నారు. రాబోయే 45 రోజుల పాటు యూరియాపై దృష్టి పెట్టాలని, ప్రస్తుతం డీలార్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, ఇతర రాష్ట్రలకు యూరియాను అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లా అధికారులు టాస్క్ పోర్స్ బృందలను ఏర్పాటు చేసి ప్రవేట్ ఎరువుల డీలార్ల షాప్ లను తనిఖీ చేయాలన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట ఆగస్టు 18 (మన వార్త ప్రతిని):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలోహాసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు.అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య మాట్లాడుతూహాపీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారుహామొఘల్ సైన్యాన్ని సైతం ఎదిరించి నిలబడిన వీరుడు పాపన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్,మాజీ వైస్ ప్రెసిడెంట్ అంతటి శ్రీనివాస్,బండారి రాజు,అంతటి శ్రీకాంత్,అంతటి సత్తయ్య,ముత్యం మల్లయ్య,కొయ్యడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చిన్న శివనూర్ గ్రామంలో ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**దుబ్బాక ఆగష్టు 18 మనవార్త ప్రతినిధి భూషణ్ గౌడ్**
చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు దౌర్జన్యలని ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం రోజున గౌడ కులస్తులు అందరు ఘనంగా నిర్వహించడం జరిగింది సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో చిన్న శివనూర్ గౌడ సభ్యులు ఎస్ ఈశ్వర్ గౌడ్ జె ముత్యాలుగౌడ్ ఎస్ యాదగౌడ్ ఎస్ స్వామిగౌడ్ జె స్వామిగౌడ్ జె నరేష్ గౌడ్ ఎం బాబుగౌడ్ ఎం ప్రతాప్ గౌడ్ జె రాకేష్ గౌడ్ ఎం ప్రవీణ్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో దామోదర్



**చిన్న శంకరంపేట ఆగష్టు 18 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిన ఇళ్లను ఎంపీడీవో దామోదర్ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ లు పరిశీలించారు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించి ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారితో మాట్లాడి శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకూడదని సమాచారం అందిస్తే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని వారికి సూచించారు, వర్షాలు భారీగా కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండకూడదనిహావారు తెలిపారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న ముగ్గురు చైర్మన్లు..?

**శంకరపట్నం:ఆగస్ట్18(మనవార్త ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని ముగ్గురు సింగిల్ విండో చైర్మన్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది.ఇటీవల వీరి పదవీకాలం ఆరు మాసాలు పొడిగించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం.శంకరపట్నం మండలంలోని తాడికల్, మెట్పల్లి,గద్దపాక చైర్మన్లు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు కాగా వీరిలో తాడికల్ చైర్మన్ గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీతో అంటి ముట్టనట్లుగానే ఉంటున్నారు.ఆయనతోపాటు మరో ఇద్దరు చైర్మన్లు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలిసేందుకు హైదరాబాద్ తరలి వెళ్లారు.హైదరాబాదులో వీళ్ల సంప్రదింపులు జరుపనున్నట్లు విశ్వసనీయ సమాచారం.త్వరలోనే వీరంతా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు.

## సూరారం ధర్పల్లి బ్రిడ్జిని సందర్శించిన అధికారులు




**చిన్న శంకరంపేట ఆగష్టు 18(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట నుంచి ధర్పల్లి వెళ్లి రహదారిపై నూతనంగా బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టారు. బ్రిడ్జ్ పక్కన నుంచి మట్టి రోడ్డును ఏర్పాటుచేసి రాకపోకలు సాగించారు. భారీ వర్షాల నేపథ్యంలో వాగు ఉధృతితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ధర్పల్లి గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్లాలంటే తిప్పలు తప్పడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన సాగడం వల్ల బ్రిడ్జి పనులు పూర్తికాలేదు. సోమవారం సమాచారం అందుకున్న ఇరిగేషన్ అధికారులు డి ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, మండలం ప్రత్యేక అధికారి వెంకటయ్య, తహసిల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్ అక్కడికి చేరుకొని బ్రిడ్జి వద్ద తాత్కాలిక మట్టి రోడ్డును పరిశీలించారు. వరద ఉధృతితో వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధర్పల్లి గ్రామ ప్రజలు తాత్కాలికంగా వేరే మార్గం వద్ద వెళ్లాలని సూచించారు. బ్రిడ్జ్ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం చిరస్మరణీయమైనది



**శ్రీరంగాపురం ఆగస్ట 18 : (మన వార్త ప్రతినిధి)**
శ్రీరంగాపురం మండల కేంద్రంలో సుభాష్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుభాష్ యూత్ సభ్యులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటం చిరస్మరణీయమైనదని,సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కీలకపాత్ర పోషించాలని,జననం తప్ప మరణం లేని యోధుడని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు సోప్పరి వెంకటయ్య,మత్స్యకార సభ్యులు ఎర్ర కృష్ణయ్య,నంద్యాల శ్రీను,గొడుగు అంజనేయులు,బొల్లెద్దుల గణేష్,సోప్పరి ఆంజనేయులు,కాళ్ళ రాఘవేంద్ర, సోప్పరి రమేష్,జానీ,రవి,కిషోర్,తిరుపతి,సోమనాథ్,నవీన్ మరియు సుభాష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి



**–వివిధ ప్రాంతాల ప్రజల నుండి 36 అర్జీల స్వీకరణ..**
**–సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 36 అర్జీలను , జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లతో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 23 , జిల్లా పంచాయతీ 4 , జిల్లా శిశు సంక్షేమ శాఖ 4 , మున్సిపాలిటీ , విద్యా,డి ఆర్ డి ఓ , లీడ్ బ్యాంక్ , ఎంప్లాయిమెంట్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రయోజనకరంగా ప్రవర్తించండి

మొదటి పేజీ తరువాత...

ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండాలని కోరారు. సభను ఉద్దేశించి బిర్లా మాట్లాడుతూ.. 'మీరు నినాదాలు చేస్తున్న ఎనర్జీతో ప్రశ్నలు అడిగితే, అది దేశ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడకు పంపలేదు. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేసే అధికారం ఏ సభ్యునికీ లేదని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. అదే సమయంలో హెచ్చరిస్తున్నాను' అని స్పీకర్ అన్నారు. ఎంపీల తీరు ఇలాగే కొనసాగితే, తాను 'నిర్ణయాత్మక నిర్ణయం' తీసుకోవలసి ఉంటుందని స్పీకర్ హెచ్చరించారు. 'మీరు ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రయత్నిస్తే, నేను కొన్ని నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. దేశ ప్రజలు మిమ్మల్ని చూస్తారు. అనేక అసెంబ్లీలలో ఇటువంటి ఘటనలకు సభ్యులపై చర్యలు తీసుకున్నారు. నేను మిమ్మల్ని మళ్ళీ హెచ్చరిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రయత్నించవద్దు. ఇది మీకు నా అభ్యర్థన' అని బిర్లా అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు ప్రాంగణంలో తమ నిరసనను కొనసాగించారు. నిన్న (ఆదివారం) ఎన్నికల కమిషన్ ఈ ఆరోపణలపై స్పష్టత ఇచ్చినప్పటికీ ఇండియా కూటమి సభ్యులు నిరసన కొనసాగిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడంతో స్పీకర్ పై విధంగా స్పందించారు.

# యుద్ధం ముగించాల్సిందే...

మొదటి పేజీ తరువాత...

ఈ పర్యటన గురించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో జెలెన్స్కీ స్వయంగా వెల్లడించారు. "నేను ఇప్పటికే వాషింగ్టన్ చేరుకున్నాను. రేపు ట్రంప్‌తో, యూరోపియన్ నేతలతో సమావేశమవుతాను. ఈ యుద్ధాన్ని వేగంగా, నమ్మకంగా ముగించాలనే బలమైన కోరిక మా అందరిలో ఉంది. అయితే, ఈ శాంతి శాశ్వతంగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. గతంలో క్రిమియా, డాన్‌బాస్‌లను వదులుకోవాల్సి వచ్చినట్లుగానో, 1994లో విఫలమైన భద్రతా హామీల వంటిదిగానో ఈ శాంతి ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంపై యూరోపియన్ దేశాల్లో కొంత ఆందోళన వ్యక్తమవుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ డిమాండ్లకు అనుగుణంగా కొన్ని రాయితీలు ఇచ్చేలా జెలెన్స్కీపై ట్రంప్ ఒత్తిడి తీసుకురావచ్చని వారు భావిస్తున్నారు. క్రిమియాపై హక్కులను వదులుకోవడం, నాటోలో చేరబోమని హామీ ఇవ్వడం వంటి షరతులకు ఉక్రెయిన్‌ను అంగీకరింపజేసే ప్రయత్నం జరగవచ్చని వారు అనుమానిస్తున్నారు. ఈ భేటీ ద్వారా అమెరికా వైఖరిని స్పష్టంగా తెలుసుకోవాలని, ఉక్రెయిన్‌కు నమ్మకమైన భద్రతా హామీలు లభించేలా చూడాలని యూరప్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. "మనం ఇప్పుడు రష్యా ముందు బలహీనంగా కనిపిస్తే, భవిష్యత్తులో మరిన్ని ఘర్షణలకు పునాది వేసినట్లే అవుతుంది" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు దీర్ఘకాలిక భద్రతా హామీలు, సైనిక, ఆర్థిక సహాయం కొనసాగింపు, రష్యాపై ఆంక్షల ఒత్తిడి వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉంటాయని జర్మనీ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు, దొనెట్స్క్, సుమీ ప్రాంతాల్లో తమ సైనికులు విజయాలు సాధిస్తున్నారని జెలెన్స్కీ గుర్తుచేశారు. ఈ యుద్ధంలో తమకు మద్దతిస్తున్న అమెరికా, మిత్రదేశాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ ను వీడి

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగల్ విండో చైర్మన్



**శంకరపట్నం:ఆగస్టు 19(మనవార్త ప్రతినిధి)**

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సింగిల్విండో చైర్మన్.శంకరపట్నం మండలం తాడికల్ సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయన వెంట మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నాణ్యత లోపం ప్రజాధనం 'వరద'పాలు



**– చెక్ డ్యాముల అవినీతిపై ప్రజా కోర్టు ఆశ్రయిస్తాం..**

**– అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి..**

**దేవరకద్ర,ఆగస్టు 18(మన వార్త ప్రతినిధి)**

చెక్ డ్యాం నిర్మాణం నాణ్యత లోపమే ప్రజాధనం 'వరద'పాలు, నిధులు,నాసిరకం,నాణ్యత లేని పనులు నిర్మించారని,కాంట్రాక్టర్లు లాభాల కోసం,అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడి కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన గూడిబండ,రాచల గ్రామ మధ్య చెక్ డ్యాం వరదలకు కొట్టుకపోవడంతో అనేక మంది రైతుల భూములు పంట పొలాలు వరద పాలు అయినవని, తక్షణమే రైతులకు నష్టపరిహారం అందజేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి బిల్లును రికవరీ చేయాలని నియోజకవర్గం ఇంచార్జ్ బీఎస్పీ పార్టీ బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఆరోపణలు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం గూడిబండ,రాచల గ్రామ మధ్య చెక్ డ్యాం వరదలకు కొట్టుకపోవడంతో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు సాగర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెక్ డ్యామ్ సమీపంలో రైతుల భూములు పంట పొలాలు కోల్పోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూగర్భజలాలను పెంచుకోవాలన్న ఉద్దేశంతో నిర్మిస్తున్న చెక్‌డ్యాంలు నాణ్యత కొరవడి వర్షపు నీటికి నామరూపాల్లేకుండా కొట్టుకుపోతున్నాయని ఆరోపించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి,అధికార యంత్రాంగం కనీస నిబంధనలు,నాణ్యతను పాటించడం లేదన్న విమర్శలు చేశారు. చెక్ డ్యాముల అవినీతిపై పూర్తి స్థాయి నివేదికతో ఉన్నత ప్రజా కోర్ట ఆశ్రయిస్తామని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**–నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**–మీరు గ్రామాలకు రాకపోకలు బంద్.. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమ వారం రోజు యాదగిరిగుట్ట మండలం మల్రిగూడెం–చొల్లేరు గ్రామాల మధ్య రోడ్డు పై నుండి పారుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వరద ప్రవాహం ఉన్నపుడు మల్రిగూడెం– చొల్లేరు రోడ్డు దాటితే ప్రమాదాలు జరుగుతాయని ముందస్తుగా రోడ్డుని మూసి వేయడం జరిగింది అన్నారు. వరద ప్రవాహం తగ్గగానే రోడ్డుని క్లీన్ చేసిన తర్వాత ప్రజలు వెళ్లాలన్నారు. రోడ్డు పై ప్రవాహం తగ్గే వరకు పంచాయతీ సెక్రటరీ , పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తు చేప్పించిన మాజీ ఎంపీటీసీ తీగల పుష్పలత



**ఇల్లంతకుంట ఆగస్టు 18 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం బిక్కవాగు పై అసంపూర్ణంగా నిర్మితమైన బ్రిడ్జి వద్ద వర్షాలు పడినప్పుడు రోడ్డు పై పెద్ద కయ్యపడి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.సోమవారం ఈ సమస్యపై స్పందించిన మాజీ ఎంపీటీసీ తీగల పుష్పలత,ఒక ట్రాక్టర్ ట్రిప్పు మొరం తెప్పించి తాత్కాలికంగా కయ్యను పూడ్చి సమస్య కొంతవరకు పరిష్కారం చేశారు.అయితే,బ్రిడ్జి ఇంకా అసంపూర్ణంగా ఉండటం వలన ప్రమాదాలు జరగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రజలు సూచిస్తున్నారు.ఇటీవలే 44 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పనులను ప్రారంభించినప్పటికీ,ప్రస్తుతానికి పూర్తి పనులు కొనసాగడం లేదు.నిత్యం పలు గ్రామాల వందలాది మంది వాహనాలు ఇల్లంతకుంట మండల కేంద్రానికి వెళ్తారు కాబట్టి ఈ రహదారిపై ప్రమాదాలు జరగక ముందే,సంబంధిత కాంట్రాక్టర్ తో తక్షణమే బ్రిడ్జి పనులను సంబంధిత అధికారులు పూర్తి చేపియాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మచ్చబొల్లారం తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్య



**–ప్రజలతోపాటు ఎమ్మెల్యే కూడా ఆశ్చర్యానికి గురి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 18 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం పరిధిలోని తాగునీటి పైప్‌లైన్‌లలో గత కొన్ని రోజులుగా లీకేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. పైప్ వాల్వ్ వద్ద బీటలు ఏర్పడడంతో నిరంతరంగా నీరు వృథా అవుతుండటమే కాకుండా, రోడ్లన్నీ నీటితో నిండిపోవడంతో ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. తాగునీటి వృథా కారణంగా భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం లీకవుతున్న నీటిని చూసి మనసు బాధపడుతోంది. పక్కనే బోర్లలో నీరు ఎండిపోతున్నా, ఇక్కడ మాత్రం తాగునీరు వృథా అవుతోంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే స్పందన ఈ సమస్యను స్థానికులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి) అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే రెండు రోజుల తర్వాత అధికారులు చేసిన పనిని చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. పైప్ లీకేజీకి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన చోట, అధికారులు చేసిన పని మాత్రం తాత్కాలిక 'జుగాడ్'గా మారింది. లీకేజీ ప్రాంతంలో వాల్వ్‌ను పూర్తిగా మార్చి కొత్త ఫిట్టింగ్ వేయాల్సిన అవసరం ఉన్నా, అధికారులు మాత్రం వాల్ కు ఎంసిల్ (రబ్బర్ ప్యాచ్) వేసి, పై నుంచి ఒక భారీ బండరాయి పెట్టేసి సమస్యను తప్పించుకున్నట్టు చేశారు.ఇది చూసిన స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ,ఇది సమస్య పరిష్కారం కాదు, కేవలం తాత్కాలిక ముసుగు మాత్రమే రెండు రోజులు నీటి సరఫరా ఆపి చివరికి ఇంతేనా చేసిన పని?ఇలాంటివి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. మళ్లీ వాల్వ్ పగిలిపోతే మొత్తం కాలనీ నీటి సరఫరా నిలిచిపోతుంది" అని అన్నారు.ప్రజలు అధికారులను ఉద్దేశించి ఇకపై తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపించాలి. పగిలిన వాల్వ్‌ను పూర్తిగా మార్చి, కొత్త పైప్ ఫిట్టింగ్ చేయాలి. నీటి వనరుల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. భవిష్యత్తుపై ఆందోళన లీకేజీ కారణంగా నిరంతరం నీరు వృథా అవుతుండటమే కాక, నిల్వ నీటి వల్ల దోమల పెరుగుదల, వ్యాధుల వ్యాప్తి ముప్పు కూడా పెరుగుతుందని వారు హెచ్చరించారు.ఈ సమస్య పరిష్కారం కానట్లయితే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తప్పవు అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నుండి మళ్లీ చర్యలపై ఆశ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ విషయంపై మరోసారి స్పందించి, అధికారులకు కఠినంగా ఆదేశాలు జారీ చేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మచ్చ బొల్లారం తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించాలి.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో

# ప్రజల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్



**హనుమకొండ ఆగస్టు18(మనవార్త ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన 185 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజలు అందించిన వినతులపై కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులను వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతులను అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి వినతులను పెండింగ్ లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్,డిఆర్డిఓ మేన శ్రీను,హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, తదితర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# నిండుకుండల వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి



**–పాదా చారులు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**


భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు , వాగుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు బీబీనగర్ మండల కేంద్రంలో ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నెరు నది వాగు ని పరిశీలించిన జిల్లా కలెక్టర్. జిల్లా లో ఇటీవల కురిసిన వర్షాలకి చెరువులు నిండి వాగులు పొంగి పొర్లుతున్నాయి.దీంతో కొన్ని చోట్ల రోడ్లు మూసి వేయడం జరిగిందని తెలిపారు. కొంత మంది వాహనదారులు మాకు ఎం కాదు లే అని వాగులు దాటే ప్రయత్నం చేస్తున్నారని అలా చేయడం సరికాదని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం వలన ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు అలాంటి చర్యలకు పాల్పడవద్దని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బేబమ్మ అందాలతో అదరగొట్టిందిగా..



కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది. అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి. ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. కెరీర్ బిగినింగ్ లో వరుస సినిమా ఆఫర్స్ అందుకున్న ఈ చిన్నది. ఆతర్వాత ఆఫర్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉప్పెన సినిమా, బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ సినిమాతర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో కంటే సోషల్ మీడియాతో బిజీగా మారిపోయింది ఈ చిన్నది.

## వరల్డ్ కప్ బరిలో అమెరికా, టాంజానియా..



### – 16 జట్లలో ఫేవరెట్ ఎవరంటే..!

పురుషుల అండర్ –19 వరల్డ్ కప్ పోటీలకు అమెరికా అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శనతో ప్రపంచ కప్ బెర్తు సాధించింది యూఎస్ఏ. దాంతో, మెగా టోర్నీ బరిలో నిలిచిన జట్ల సంఖ్య 16కు చేరింది. రెండేళ్ల క్రితం టాప్–10లో నిలిచిన జట్లతో పాటు ఆతిథ్య జింబాబ్వే అర్హత సాధించింది. మిగతా ఆరు స్థానాలను క్వాలిఫయర్స్ విజేతలు సొంతం చేసుకున్నాయి. జింబాబ్వే, నమీబియా వేదికగా వచ్చే ఏడాది అండర్ –19 ప్రపంచ కప్ జరుగనుంది. గత ఎడిషన్ ఫైనల్ చేరిన భారత్, ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లండ్, ఐర్లాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించాయి. ఆసియా క్వాలిఫయర్‌లో మెరుగైన రన్‌రేటు కారణంగా అఫ్గనిస్థాన్, ఆఫ్రికా క్వాలిఫయర్‌లో నమీబియాను ఓడించిన టాంజానియా బెర్తు దక్కించుకున్నాయి.రౌండ్ రాబిన్ పద్ధతిలో నిర్వహించనున్న ఈ టోర్నీలో ఒక్కో దాంట్లో నాలుగు చొప్పున నాలుగు గ్రూప్‌లు ఉంటాయి. ఈస్ట్ ఆసియా ఫసిఫిక్ క్వాలిఫయర్‌లో ఆడిన జపాన్, స్కాంట్లండ్ క్వాలిఫై అయ్యాయి. అమెరికా క్వాలిఫయ్సర్స్‌లో కెనడా, బెర్ముడా, అర్జెంటీనాకు షాకిచ్చిన అమెరికా వరల్డ్ కప్ రేసులోకి దూసుకొచ్చింది. వరల్డ్ కప్ బరిలో ఉన్న జట్లు ఇవే.. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే, అఫ్గనిస్థాన్, జపాన్, స్కాట్లాండ్, టాంజానియా, యూఎస్ఏ.

## అర్జున్ చక్రవర్తి విన్యాసాలు



విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకటి.

## రాజమౌళి చేతుల మీదుగా విడుదలైన

# రావు బహదూర్ టీజర్




టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించార . బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. "రావు బహదూర్" అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు."అనుమానం పెనుభూతం" అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్ధమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు టీజర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## జ్యూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్‌కు దూసుకెళ్లిన నీరజ్ చోప్రా..




జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా మరోసారి వార్తల్లో నిలిచాడు. ఈసారి డైమండ్ లీగ్ 2025 ఫైనల్లో జ్యూరిచ్‌కు చేరుకున్నాడు. సిలేసియాను మిస్ చేసినప్పటికీ, నీరజ్ తన 15 పాయింట్లతో ఆరుగురు అథ్లెట్లలో ఒకడిగా ఫైనల్‌కు క్వాలిఫై అయ్యాడు. ప్రస్తుతం నీరజ్ డైమండ్ లీగ్ స్టాండింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్నాడు. అతని ముందు కేషోర్న్ వాల్‌కాట్ (17 పాయింట్లు), జూలియన్ వెబర్ (15 పాయింట్లు) ఉన్నారు. నీరజ్ ఈ సీజన్‌లో రెండింటిలో పాల్గొన్నాడు.ఓ స్పెషల్ ఈవెంట్..మే నెలలో దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ 90.23 మీటర్ల త్రోతో అద్భుతంగా రాణించాడు. కానీ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఆ తర్వాత జూన్‌లో పారిస్ డైమండ్ లీగ్‌లో 88.16 మీటర్ల త్రోతో టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ రెండు ఈవెంట్‌లలోనూ నీరజ్ తన సత్తా చాటాడు. జూలై 5న బెంగళూరులో జరిగిన ఈవెంట్‌లో నీరజ్ 86.18 మీటర్ల త్రోతో మొదటి స్థానం సాధించాడు.చల్లని వాతావరణంలో కెన్యా మాజీ వరల్డ్ ఛాంపియన్ జూలియస్ యెగో 84.51 మీటర్లతో రెండో స్థానంలో, శ్రీలంక రుమేష్ పతిరాగే 84.34 మీటర్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఈవెంట్‌లో జర్మనీ థామస్ రోహ్లర్, అమెరికా కర్టిస్ థాంప్సన్, బ్రెజిల్ లూయిజ్ మౌరీసియో డా సిల్వా, పోలాండ్ సైప్రియన్ మర్జిగ్లోడ్ వంటి వరల్డ్–క్లాస్ అథ్లెట్లు పాల్గొన్నారు. బెంగళూరులో చల్లని వాతావరణంలో అథ్లెట్లు తమ త్రోల తర్వాత జాకెట్లు వేసుకుని కనిపించారు. ఇలాంటి సవాళ్ల మధ్య కూడా నీరజ్ తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇది తన డెడికేషన్‌ను, ఫోకస్‌ను చూపించిందని చెప్పవచ్చు. ఫైనల్‌కు రెడీ..నీరజ్ 2022లో డైమండ్ లీగ్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జ్యూరిచ్‌లో జరిగే విన్నర్–టేక్స్–ఆల్ ఫైనల్‌లో అతను మళ్లీ సాధించాలని చూస్తున్నాడు. ఆగస్టు 22న బ్రసెల్స్ లెగ్‌లో నీరజ్ పాల్గొంటాడో లేదో ఇంకా క్లారిటీ లేదు. కానీ అతని ఫోకస్ జ్యూరిచ్ ఫైనల్‌పైనే ఉంది. ఈ నేపథ్యంలో అతను ఫైనల్‌లో ఎలా రాణిస్తాడో చూడాలి మరి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# అత్యాచార నిధితుడికి జైలు శిక్ష



**హనుమకొండ జిల్లా ఆగస్టు 18(మనవార్త ప్రతినిధి):** మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష 15 వేల జరిమానా విధిస్తూ ఒకటో వాదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అపర్ణాదేవి సోమవారం తీర్పునిచ్చారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మహబూబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం బయ్యారం చిన్న తండా చెందిన బాధితురాలు బతుకుదెరువు కోసం కాజీపేట డీజిల్ కాలనీ ప్రాంతంలో మొక్కజొన్న కంకులు కాల్చి అమ్ముచుండేది.ఈమెకు నలుగురు ఆడపిల్లలు ముగ్గురు అమ్మాయిలా పెళ్లి జరిగినది.చిన్న కూతురు ఏడో తరగతి వరకు చదువుకొని ఇంటి వద్దనే ఉంటుంది. అప్పుడప్పుడు తల్లి వద్ద పనులు నిర్వహిస్తూ ఉండేది.ఈ క్రమంలో పర్వతగిరి మండలం అన్నారం తండా చెందిన నిందితుడు వాంకుడు చంద్రుడు 23 సంవత్సరాలు మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని డిసెంబర్ 15, 2022 రాత్రి 11 గంటల 45 నిమిషాలకు ఫోన్ చేసి ఆమెను బయటికి తీసుకెళ్లేవాడు తన కూతురు కోసం తల్లి వెతకగా నిందితుడు ఆమెను రోడ్డుపై వదిలేసి వెళ్లాడు ఈ విషయమై ఎవరికైనా చెబితే నీవు నాతో తీసుకున్న ఫోటోలు అందరికీ చూస్తానని ఆమెను భయపెట్టిడు. అదేవిధంగా పలుమార్లు ఆ మైనర్ బాలికను నిందితుడు బయటకు తీసుకెళ్లి అత్యాచారాన్ని పాల్పడినట్లు బాధితురాలు కాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.సీఐ జి మహేందర్ రెడ్డి కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.ఈ కేసులో ప్రస్తుత ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి కోర్టు కానిస్టేబుల్.ఏరుకొండ సుధాకర్. కోర్టు లెసన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీమతి పరమేశ్వరి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.15 మంది సాక్షులకు హొంగార్డ్ అనిల్ సామాన్లు జారీ చేశారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసెసర్ బి మల్లారెడ్డి వాదించారు.వాద ప్రతివాదాలు విన్న అనంతరం న్యాయమూర్తి పై తీర్పునిచ్చారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి



**వేములవాడ ఆగష్టు 18 (మన వార్త ప్రతినిధి )**
ఇందిరా మహిళా శక్తి పథకంలో 20 వేల కోట్ల నిధులు తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో గల శ్రీనివాస సూపర్ మార్కెట్ ను ఆయన సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని సూచించారు. అలాంటి వారికి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను అందించేందుకు సహకరిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో సుమారు 20 వేల కోట్ల నిధులతో మహిళలను మహారాణులు చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలను లక్ష అధికారులు చేయడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు సబ్సిడీ రూపంలో రుణ సౌకర్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన అందించే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వేములవాడ పట్టణంలో పెద్ద ఎత్తున కార్పొరేట్ స్థాయిలో సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేసిన యజమాని శ్రీనివాసు ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహర్ పాషా లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు



**చిన్న శంకరంపేటఆగష్టు 18(మన వార్త ప్రతినిధి)**
చిన్నశంకరంపేట మండలంలోని ఎస్ కొండాపూర్ ఏడిప్పల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్. కొండాపూర్ గ్రామానికి చెందిన రాజు,లక్ష్మణ్, శ్రీశైలం బైక్ పై వస్తుండగా, గవ్వలపల్లి నుంచి మెదక్ వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే మెదక్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-మెదక్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి..**
**రామాయంపేటఆగష్టు 18 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా లో భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఒక ప్రకటనలో మాజీ ఎమ్మెల్సీ సిరి సుభాష్ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా రామయంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలు ఎవరు కూడా వాగులు,దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వర్షాలు,గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు,వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంకో రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను,సహాయ సహకారాలను పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే చోట బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి వారికి సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ కి ఘన సన్మానం



**వేములవాడ ఆగష్టు 18 (మన వార్త ప్రతినిధి )**
ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంసా పత్రం అందుకున్న వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ని సోమవారం కళాశాలలో ఘనంగా సత్కరించారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు శరత్ కుమార్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, రవీందర్, మహేందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లతా, మంగ, జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య, శ్రీధర్, రాజు, లక్ష్మి తదితరులు శరత్ కుమార్ ని అభినందించారు.

## శ్రీధర్ బాబుకి అరుదైన గౌరవం లభించడం పట్ల హర్షం



**జమ్మికుంట, ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):**
ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఐఏ జాబితాలో మంత్రి శ్రీదర్ బాబుకు అరుదైన గౌరవం దక్కడం పట్ల కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు పొనగంటి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ ప్రకటించిన జాబితాలో శ్రీధర్ బాబు పేరు ఏడవ స్థానంలో ఉందని భారత్ ను ఐఏ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వారికి ఇందులో చోటు కల్పించారని రవీందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలలో ఎనలేని ఆదరణ పొందుతుందని దీనికి ఉదాహరణ మంత్రికి 100 మోస్ట్ ఇన్ ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఐ ఏ జబితాలో చోటు లభించడం నిదర్శనం అని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వం ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని అందుకే మంత్రి శ్రీధర్ బాబును ఈ జాబితాలో చోటు లభించిందని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తూ ప్రజాపాలనను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకొని, ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.

# తహసిల్దార్ కార్యాలయంలో మళ్లీ ప్రారంభమైన ప్రజావాణి



**జమ్మికుంట,ఆగస్టు 18( మన వార్త ప్రతినిధి):**
ప్రజావాణి ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నయాబ్ తహసిల్దార్ కోరారు.జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో మళ్ళీ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసిల్దార్ శ్రీనివాన్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో మళ్ళీ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమకు సంబంధించిన సమస్యలను తెలుపగలరని సూచించారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో నాయాబ్ తహసిల్దార్ శ్రీనివాస్ తొ పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలకి అప్పగించాలి.ఐ సి డి ఎస్ ను బలోపేతం చేయాలి




**-సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి జిల్లా అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ డిమాండ్ చేశారు..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ముందు వర్షంలో అంగన్వాడీల భారీ ధర్నా.ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని, ఐసిడిఎస్ ను బలోపేతంచేయాలని .పోసన్ ట్రాకర్ యాప్ లో పేస్ క్యాప్చర్ ( ఎఫ్ ఆర్ ఎస్) యాప్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డి డబ్ల్యుఓ స్వర్ణలతలేలిన గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను, విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ వ్యవస్థ క్రమేణ రద్దు అవుతుందని వారు తెలిపారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సబబు కాదని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీలకు మాత్రమే ఇవ్వాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు విద్య తోపాటు, పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక, శారీరక అభివృద్ధికి గత 50 సంవత్సరాలుగా పాటుపడుతున్న అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ విధానాన్ని తక్షణం మార్చుకొని అంగన్వాడీలకే అదనపు వేతనం చెల్లించి, పీఎం శ్రీ, ప్రైమరీ స్కూల్లో బాధ్యతను వారికి అప్పగించాలని కోరారు. అలాగే బిఎల్ఓ తదితర అదనపు పనులను అప్పగించడం మానీవేసి విద్యాబోధన మాత్రమే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ శాఖకు ప్రభుత్వ నిధులను పెంచి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2జి సెల్ ఫోన్లు ఇచ్చి యాప్ లన్ని అందులో చేయమనడం అధికారులు బెదిరించడం సరినది కదనీ అన్నారు ఫోసన్ ట్రాకర్ పేస్ క్యాప్చర్ (ఎఫ్ ఆర్ఎస్) యాప్ ను రద్దుచేయాలిను. నాణ్యనాతతో కూడిన 5%స్త్ర% ఫోన్లు ఇవ్వాలని నెట్ సౌకర్యం ట్యాబులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య అంగన్వాడి జిల్లా నాయకులు విజయశీలా కళావతి మరియా రాధకుమారీ భానుశ్రీ కృష్ణవేణి హేమలత సారమ్మ పాతిమా శైలజ సావిత్రి వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు